అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 25 సెప్టెంబర్ 2023 | పేజీలు : 04


# చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రపతి కల్పించుకోవాలి

## - చంద్రబాబు తెలుగు జాతి సంపద - గోనుగుంట్ల సూర్యనారాయణ లేఖ



గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై రాష్ట్రపతి కల్పించుకోవాలని విజ్ఞప్తిచేస్తూ మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ రాష్ట్రపతికి లేఖ రాశారు. ఆదివారం రాసిన ఆ లేఖలో పలు అంశాలను రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు. జాతి సంపదగా భావిస్తున్న చంద్రబాబును తప్పుడు ఆరోపణలతో శాశ్వతంగా జైల్లో ఉంచడానికి కుట్రలు పన్నుతున్నారని ఆయన రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. జడ్‌ప్లస్ క్యాటగిరి సెక్యూరిటీ భద్రత కలిగిన చంద్రబాబును ఆధారాలు లేని ఆరోపణలతో జైల్లో పెట్టి రక్షణలేకుండా చేస్తున్నారని ఆయన వాపోయారు. జైలులో ఆయన భద్రతపట్ల రాష్ట్ర ప్రజలు ఆందోళనతో పాటు ఆవేదన చెందుతున్నారని ఆయన రాష్ట్రపతికి విన్నవించారు. రాష్ట్రంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలకు అధికారపార్టీ ఇస్తున్న ప్రోత్సాహంపట్ల భయాందోళన కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జైలు ప్రాంగణంలో అత్యంత భద్రత ఉండేలా అవరసరమైన బలగాలను మోహరించేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జైలు పరిసరాల్లో జడ్‌ప్లస్ క్యాటగిరి సెక్యూరిటీ కల్పించడంతో పాటు సిసి కెమరాలు ఏర్పాటు చేసేలా ఆదేశించాలని ఆయన కోరారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పటినుండి నుండి ఇప్పటివరకూ చోటుచేసుకుంటున్న పరిణామాల పట్ల రాష్ట్ర ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో చంద్రబాబును ఇలా చేయడంలో ప్రభుత్వం అంతర్యం ఏమిటోనన్న భయం పట్టుకుందని ఆయన రాష్ట్రపతికి విన్నవించారు. తన విజ్ఞప్తిని మన్నించి చంద్రబాబునాయుడు విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఆయన విజప్తి చేశారు.

**ఉత్సాహంతో పోస్టు కార్డుల ఉద్యమం :**

చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరవర్గం నిర్వహిస్తున్న పోస్టుకార్డుల ఉద్యమం ఉత్సాహంతో సాగుతోంది. చంద్రబాబుకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రపతి దృష్టికి తెచ్చేందుకు ఈ ఉద్యమం వారంరోజుల నుండి కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ధర్మవరం పట్టణంలోని 2వ వార్డు పరిధిలో ఈ ఉద్యమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి పోస్టు కార్డులను అందజేస్తూ చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలని కోరారు. పెద్దసంఖ్యలో జనం ముందుకువచ్చి పోస్టుకార్డులు రాసి చంద్రబాబు అరెస్టును నిరసించారు. చంద్రబాబుపై రాష్ట్రప్రభుత్వం కక్షకట్టి జైలుకు పంపిందని వారు దుయ్యబట్టారు. ప్రభుత్వ చర్యలను తప్పుపడుతూ వారు వైసిపి వ్యతిరేక నినాదాలు చేశారు.

# రేకుల షెడ్డులో గురుకుల పాఠాలు

❖ శాశ్వత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్న నూతిమడుగు గురుకుల విద్యార్థులు

❖ తరగతి గదిలోనే విద్యార్థుల బస ❖ మౌలిక సదుపాయాలు అంతంత మాత్రమే

❖ అర్ధాంతరంగా ఆగిపోయిన నూతన భవనం ❖ విద్యార్థుల సమస్యలను పట్టించుకోని ఉన్నతాధికారులు



గురుకుల పాఠశాల



తరగతి గదిలోనే వద్యార్థుల సామాగ్రి ఉంచిన దృశ్యం



సరైన భోజన శాల లేక ఆరుబయటే భోజనం చేస్తున్న విద్యార్థులు



అడవిని తలపిస్తున్న నూతన భవన నిర్మాణం

**కంబదూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నూతిమడుగు బాలుర గురుకుల పాఠశాల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. కనీస వసతుల నుంచి మొదలుకొని శాశ్వత భవనాల వరకు విద్యార్థులకు సమస్యలు తప్పడం లేదు. పేద విద్యార్థులు అధికంగా చదువుకునే ఈ గురుకుల పాఠశాలలపై ప్రభుత్వం శ్రద్ధ తక్కువగా ఉండడంతో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నూతిమడుగు గురుకుల పాఠశాలలో 480 మందికి పైగా విద్యార్థులు ఉన్నప్పటికి శాశ్వత భవనాలు కరువయ్యాయి. ఈ పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి వరకు తరగతుల నిర్వహన కొనసాగుతుంది. అయితే కొన్ని తరగతులు సోంత భవనాలు లేక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలం వెల్లబెడుతూన్నాయి, మరికొన్ని తరగతులకు రేకుల షెడ్‌లో తరగతులు నిర్వహిస్తున్నారు. చైతన్యానికి

మిగతా 3లో...

# చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జగన్ కుట్రలు పన్నుతున్నారు

## - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుకు పరిటాల సునీత పరామర్శ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో సిఎం జగన్‌రెడ్డి కొత్త రాజ్యాంగం రాస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్య క్తం చేశారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు రాయ దుర్గంలో చేపట్టిన ఆమరణ దీక్షను పోలీసులు భగ్నం చేసిన సంఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఆదివారం మాజీ మంత్రి పరిటాల సునీత రాయదుర్గం వెళ్లి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును పరామ ర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాలవ శ్రీనివాసులు ఆరోగ్యంగా వున్నారని చెప్పినప్పటికి బలవంతంగా ఆయన దీక్షను భగ్నం చేయడం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్‌పై రోడ్డెక్కితే పోలీసులు అరెస్టులు చేస్తారు.. ఇప్పుడు శాంతి యుతంగా ఆమరణ దీక్షలు చేస్తుంటే కూడా అడ్డుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక ్తం చేశారు. సిఎం జగన్ ఆదేశాల తోనే ఇదంతా జరుగు తోందన్నారు. చంద్ర బాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జగన్ కుట్రలు పన్ని ఇలా అక్రమంగా అరెస్టులు చేయించారని ఆరోపిం చారు. దీనిపై కేవలం ఒక్క ఏపిలోనే కాకుండా ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడున్నా అక్కడంతా నిరసనలు తెలియ చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో ఐటి ఉద్యోగులు నిరసన తెలియచేస్తుంటే అక్కడి సిఎంకి చెప్పి జగనే అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇవాళ ఐటి ఉద్యోగులు హైదరాబాద్ నుండి వస్తుంటే పోలీసుల ద్వారా అడ్డుకున్నారని ఫైర్ అయ్యారు. అంటే ఏపికి మన తెలుగు వారు రావాలన్నా వీసాలు కావాలా అంటూ నిలదీశారు. ఈ అరాచక పాలన ఇక ఎన్ని రోజులు వుండదన్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న చిత్రావతి

## - శ్రీసత్యసాయి జిల్లాలో 932.4 మి.మీ. వర్షపాతం



పరవళ్ళు త్రొక్కుతున్న చిత్రావతి నది

**పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

గత రెండు రోజులుగా రాత్రివేళల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చిత్రావతి నది పొంగిపరవళ్ళు త్రొక్కుతున్నది. శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 932.4 మిమీ. వర్షపాతం నమోదు అవగా, 32 మండలాలకుగాను 5 మండలాలు మినహా మిగతా 27 మండలాల్లో ఒక మోస్తారు నుండి భారీ వర్షాలు నమోదు అయినట్లు గణాంకాల శాఖ అధికారి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అత్యధికంగా ఎన్.పి.కుంటలో 76.2 మిమీ తలుపులలో 72.4 మి.మీ., పుట్టపర్తిలో 69.6 మిమీ. వర్షపాతం నమోదుఅయ్యింది. ప్రధానంగా చిత్రావతి నది ఎగువ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురియడంతో నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పుట్టపర్తి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన సాయినగర్, వివేకానంద రోడ్డులు జలమయ్యాయి. రాయలవారిపల్లెలో గతంలో తెగిన కాజ్‌వే పై నిర్మించిన తాత్కాలిక మట్టి రోడ్డు వరద ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో ఆ గ్రామస్తుల రాకపోకలు పూర్తిగా రద్దు అయిపోయాయి. జనజీవనం స్థంభించి పోయింది. చిత్రావతి నది పొంగి పొర్లుతుండడంతో నదీ పరివాహకం లోని చెక్‌డ్యాములలో, చెరువులలో నీటి జళకళ సంతరించుకుంది. కోవెలగుట్టపల్లి సాహెబ్‌చెరువు మరువ పోవడం వల్ల చెరువు కింద సాగులో ఉన్న వరి మడి నాట్లు సుమారు 10 ఎకరాల వరకు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలనురెవెన్యూ అధికారులు పరిశీలించి పంట నష్టం అందించడానికి తగుచర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ప్రధానంగా రెండు రోజుల పాటు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో నది పరివాహక ప్రాంతంలోని గ్రామాలలో చీకట్లు అలుముకున్నాయి. విద్యుత్ అంతరాయం వల్ల రెండు రోజుల పాటు వృద్ధులు, చిన్న పిల్లలు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రశాంతి గ్రామ్, పెద్ద కమ్మవారిపల్లి, బీడుపల్లి, తదితర గ్రామాలలో ఆదివారం సైతం విద్యుత్ అధికారులు సాయంత్రం వదరకు విద్యుత్‌ను పునరుద్ధరించలేకపోయారు. ఈ వర్షాల వల్ల ఖరీఫ్ సీజన్‌లోని పంటలకు ఎలాంటి ఉపయోగం లేదని అయితే బోరు బావులలో నీరు సమృద్ధిగా పెరిగింది.

# వైభవంగా వినాయక నిమజ్జనం

❖ అంబరాన్ని అంటిన సంబరాలు ❖రూ.లక్షల ధర పలికిన లడ్డులు






పంచముఖ గరిడి గణేష్ దృశ్యం, ముక్కిడిపేటలో భారీ గణనాథుడు

**హిందూపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

పార్వతీనందనుడు, ప్రథమ పూజ గణనాథుడు శ్రీవినాయకుని విగ్రహాల నిమజ్జనం వేడుకలు ఆద్యంతం అత్యంత వైభవంగా ఆదివారం పట్టణంలో జరిగాయి. 7 రోజుల పాటు పట్టణ పరిసర ప్రాంతాల్లో భారీగా ఏర్పాటు చేసిన విగ్రహాలకు పూజా కైంకర్యాలు నిర్వహించిన తదుపరి నిమజ్జనానికి గణనాథులు తరిలారు. ఎప్పుడూ లేనంత ఆలస్యంగా ఈ ఏడాది మండపాల నుండి విగ్రహాల శోభాయాత్ర ప్రారంభమైంది, రైల్వేరోడ్డులోని పంచముఖ గరిడి గణేష్, ముక్కిడిపేటలో భారీ గణనాథుడు, బాపూజీనగర్, సూరప్పకట్ట కింద, శ్రీవల్లభ గణపతి, మేలాపురం తదితర చోట్ల పెద్ద విగ్రహాలను నెలకొల్పడం జరిగింది. ప్రతి ఏటా ఐదారు విగ్రహాలు మాత్రమే 20 అడుగుల కన్న ఎత్తు వున్నవి ఏర్పాటు చేస్తుండగా ఈ ఏడాది 38 విగ్రహాలు 20 అడుగులకు పైగా నెలకొల్పడం విశేషం. హిందూ ధర్మరంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన గణేషుని శోభాయాత్ర వీక్షించేందుకు పట్టణ, పరిసర గ్రామాల నుండి వేలాది మంది ప్రధాన రహదారుల్లోకి తరలివచ్చారు. యువత భారీ సంఖ్యలో తరలివచ్చి డిజె మ్యూజిక్‌లకు అనుగుణంగా స్టెప్పులు వేస్తూ హోరెత్తించారు. ఎక్కడ చూసినా పండుగ వాతావరణంతో శోభాయమానంగా మారింది. విగ్రహాల ఊరేగింపు సమయంలో విద్యుత్ సౌకర్యం కల్పించి లైట్ల వెలుతురులో ప్రజలు శోభాయాత్రను చూసేలా చూస్తామని విద్యుత్‌శాఖ అధికారులు ముందుగా ప్రకటించినప్పటికి అది అమలుకు నోచుకోలేదు. దాదాపు పట్టణమంతా సాయంత్రం నుండి రాత్రి వరకు అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చీకటిలో శోభాయాత్రను ప్రజలు

మిగతా 4లో...

# అనంత మీదుగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

## - జెండా ఊపి ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



వందే భారత్ రైలును జెండా ప్రారంభిస్తున్న ఎంపీ, జిల్లా పరిషత్తు ఛైర్మన్

**అనంతపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి**

తెలంగాణా- కర్నాటకను కలిపే విధంగా కాచిగూడ- యశంత్‌పూర్ మార్గంలో ఉమ్మడి అనంతపురం జిల్లాల మీదుగా సరికొత్తగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అనంతపురం రైల్వేస్టేషన్‌కు ఆదివారం చేరుకుంది. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, జిల్లా పరిషత్తు ఛైర్మన్ బోయ గిరిజమ్మ, నగర పాలక సంస్థ మేయరు వసీంలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం మేక్ ఇన్

మిగతా 4లో...

# ఘనంగా వైఎస్ఆర్‌సిపి నూతన కమిటీ బాధ్యతలు స్వీకరణ

## - అధ్యక్షుడుగా మచ్చన్న, మరో 27 మంది ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండలం వైఎస్ఆర్‌సిపి నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. స్థానిక కళ్యాణమండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, యాదవ కార్పోరేషన్

మిగతా 4లో...

# ఎండుతున్న వేరుశనగ

## - రెండునెలలుగా చినుకు జాడేది - అప్పుల ఊబిలో రైతులు

## - ఎకరాకు 20 వేలదాక నష్టపోయిన రైతులు - రైతులను ప్రభుత్వమే అదుకోవాలి



ఎండిన వేరుశనగ

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త,**

ఖరీఫ్‌లో వేరుశనగ సాగుచేసిన రైతులకు నిరాశేమిగిలింది నెండునేలలుగా చినుకుజాడలేక ఎండుతున్న వేరుశనగను చూసిన రైతులకు కన్నీరే మిగులుతున్నాయి. మండల వ్యాప్తంగా వేల ఎకరాలలో వేరుశనగ, పత్తి, మిరప వేలరుపాయల పెట్టుబడులు పెట్టి సాగుచేసిన రైతులకు వరుణుడు నిరాశే మిగిల్చాడు జూలై నెలలో తొలకరి జల్లుకు

మిగతా 3లో...

02ATP27_02ATP27.qxd 24-09-2023 PM 10:57 Page 1



# చంద్రబాబునాయుడిని అన్యాయంగా అరెస్టు చేశారు..!

- 12వ రోజు రిలే నిరాహార దీక్షల్లో టీడీపీ కురుబ కుల నాయకులు - పట్టణంలో భారీ ప్రదర్శన, ప్రత్యేక ఆకర్షణగా గొరవయ్యలు నృత్యం





రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న టీడీపీ కురుబ కుల నాయకులు, పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న కురుబలు

ఉరవకొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడిని రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసుపెట్టి అన్యాయంగాఅరెస్టు చేయించిందని టీడీపీ కురుబకుల నాయకులు వాపోయారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 12వ రోజు టీడీపీ కురుబ కుల నాయకుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 9సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా 42 సంవత్సరాలు మచ్చలేని నాయకుడిగా రాజకీయ చరిత్ర కల్గిన చంద్రబాబు నాయుడిపై జగన్ కక్షకట్టి కేసులు పెట్టించి జైలుకు పంపారనివాపోయారు. కాగా రిలేదీక్షల ప్రారంభానికిముందు కురుబలు పట్టణంలో భారీప్రదర్శన నిర్వహించారు. ఇందులోగొరవయ్యల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పార్టీఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మండలఅధ్యక్షులు ఎన్. విజయ భాస్కర్, కార్యదర్శిమోపిడి గోవిందు, పట్టణఅధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మాజీఎంపీపీలు వి.సుంక రత్నమ్మ, సీనియర్ నాయకులు యేళ్ళతిమ్మప్ప, ప్యారంకేశవానంద, నెట్టం రాంబాబు, చాబాలఎర్రిస్వామి పాల్గొన్నారు.



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గొరవయ్యల నృత్య ప్రదర్శన

# పౌరసరఫరాలశాఖ గోదాములను వినియోగంలోకి తీసుకురావాలి

- గోదాములు పరిశీలించి నిరసన తెలిపిన జనసేన పార్టీ నాయకులు



నిరసన తెలుపుతున్న జనసేన పార్టీ నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

లక్షలాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి నిర్మించి నిరుపయోగంగా వదిలేసిన పౌరసరఫరాలశాఖ గోదాములను వినియోగంలోకి తీసుకురావాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ నాయకులు పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల పక్కన పదుల సంవత్సరాల క్రితం నిర్మించి వదిలేసిన గోదాములను పరిశీలించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక్కొక్కటీ 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదాములను నిరుపయోగంగా వదిలేయడం దారుణమన్నారు. ఈ గోదాములను పౌరసరఫరాలకు లేదా రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు ఇక్కడ నిల్వ చేసుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేంద్ర, మల్లికార్జున, మణి, రూపేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా వినాయక నిమజ్జనం



వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న ఉత్సవ సమితి బాధ్యులు

ఉరవకొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

వినాయక నిమజ్జనోత్సవం ఆదివారం 7వ రోజు కోలాహలంగా జరిగింది. వినాయక చవితి పర్వదినం సందర్భంగా పట్టణంలోని 14వ వార్డు చిన్న ఆంజినేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కొలువుదీర్చిన వినాయక విగ్రహాల ఉదయం నుండి సాయంత్రం వరకు మేళతాళాలు, డప్పు వాయిద్యాలు మధ్య రంగులు చల్లుకుంటూ 'జైబోలో గణేష్ మహరాజ్‌కి జై' అంటూ నినాదాలు చేస్తూ ట్రాక్టర్లు, లారీలు, బస్సులు, ఈచర్‌లు, ఆటోలుపై ప్రత్యేకంగా అలంకరించి వినాయక ప్రతిమలను పెట్టి నృత్యాలు చేస్తూ ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. లత్తవరం, చిన్నముష్టూరువద్ద హంద్రీనీవా కాలువ, మోపిడి తదితర ప్రాంతాల్లో హెచ్ఎల్‌సీ కాలువలు, పీఏబీఆర్, ఎంపీఆర్ కాలువల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. కాగా విగ్రహాల ఊరేగింపుకు ముందు ఉత్సవ సమితులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ విహరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

# నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన నేత్రదాత



మృతి చెందిన రామకృష్ణారెడ్డి (ఫైల్

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:

పట్టణ శివారులలో నివాసముంటున్న కోళ్ళమొరం రామకృష్ణారెడ్డి (65) ఆదివారం తెల్లవారు జామున ఆర్థాంతరంగా గుండెపోటుతో మరణించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ, ఎల్.వి.ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి సహకారంతో ఆసుపత్రి టెక్నిషియన్ నాగరాజు నేత్రాలను సేకరించడం జరిగింది. ఇందుకు సహకరించిన ఆయన కుటుంబ సభ్యులకు విశ్వదీప సేవా సంఘం వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం అధ్యక్షుడు కోళ్ళమొరం చంద్రశేఖర్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నేత్రాలను సేకరిస్తున్న దృశ్యం

# రికార్డు ధర పలికిన విద్య వినాయకుడి లడ్డు..!

- రూ.99,999 దక్కించుకున్న హెత్విక డెవలపర్స్



వినాయకుడి లడ్డూ ఇతరత్రా ప్రసాదాలు దక్కించుకున్న భక్తులు

ఉరవకొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని సీవీవీ నగర్‌లో విద్య వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు ప్రసాదం రికార్డు ధర పలికింది. ఆదివారం వేలం నిర్వహించగా హెత్విక డెవలపర్స్ 99,999 రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. వెండి వినాయకుడి విగ్రహాన్ని కరణం సాయికిరణ్ 30,500 రూపాయలకు, వెండి చైనును జేసీబీ నాని 28,000 రూపాయలకు, వెండి ఉంగరాన్ని గోవర్ధన్ 11,000 రూపాయలకు, కళశాన్ని వడ్డే విష్ణు 13వేల రూపాయలకు, కడియాన్ని రాజు 6,200 రూపాయలకు, కందువాను రఘు 3,000 రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాల నడుమ ట్రాక్టర్‌లో నిమజ్జనానికి తరలించారు.

# కుటుంబ భారంతో వ్యక్తి ఆత్మహత్య

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:



మృతిచెందిన వ్యక్తి

పట్టణంలోని మాధవ నగర్‌కు చెందిన గంగాధర్ (65) అను వ్యక్తి గత కొంతకాలం నుండి ఆరోగ్యం సరిగా లేక కూలి మగ్గం చేయడం చేతకాక, కుటుంబ పోషణ భారం ఏక్కువై మనస్థాతం చెంది ధర్మవరం చెరువులో పడి ఆత్మహత్య చేసుకుకొని మృతి చెందినట్లు అక్కడి స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ప్రభుత్వ అసుపత్రి వైద్యుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బొజ్జ గణపతికి బై..బై..



రథంలో గణపతిని ఊరేగిస్తున్న దృశ్యం

అగళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో ఆదివారం బొజ్జ గణపయ్యల నిమజ్జన ఉత్సవం ఘనంగా జరిగింది, గణపతి విగ్రహాలను వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అగళికి చెందిన గణపతి పూజను అర్చకులు సుబ్రమణ్యశాస్త్రి, వైభవశాస్త్రిలు ఏడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సైతం ఉదయాన్నే పూజలు, మంగళహారతి, నిర్వహించారు. దీంతో పాటు వైశ్యులు కూడా గణపతి నిమజ్జనం కార్య క్రమాన్ని నిర్వహించారు. గణపతిని ఊరేగిస్తున్న సమయంలో ప్రత్యేకంగా వీరగాసిల నృత్యం ఆకట్టుకుంది. యువత మహిళలు పిల్లలు తిలకం ధరించి నృత్యం చేసినటువంటి దృశ్యం ఆకట్టుకుంది. నిమజ్జనం అనంతరం ఆలయ మండలి వారు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.



నిమజ్జనం సందర్భంగా నృత్యం చేస్తున్న దృశ్యం

# అంగన్‌వాడి కార్యకర్తలకు పోలీసు నోటీసులు



నోటీసులు అందచేస్తున్న పోలీసులు

అగళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

25వతేదీన అంగన్‌వాడి కార్యకర్తలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో ధర్నాకార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఎస్ఐ శ్రీరాములు, పిసి శివకుమార్ అంగన్‌వాడి కార్యకర్తలు సమావేశం జరుపుకుంటున్న స్థలానికి వెళ్లి అంగన్‌వాడి కార్యకర్తలకు ముందస్తుగా పోలీసు నోటీసులను అందచేశారు. మీరు ధర్నా కార్యక్రమానికి వెళ్లడానికి వీలులేదని విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

హిందూపురం ఎస్‌డిజిఎస్ కళాశాలలో 1985-88 బికాం తెలుగు మీడియం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి విద్యార్థి దశలో తమ అనుభూతులను ఆనంద క్షణాలను మరోసారి గుర్తు చేసుకుని తన్మయం చెందారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆ నాటి గురువులైన సుబ్బారావు, వెంకటశేషు, సత్యనారాయణగుప్తా, ఆనంద్‌నాయక్‌లను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సువర్ణ భారతి కళాశాల అనిల్‌కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ జలకళ మోటర్ల పంపిణీ



వైఎస్ఆర్ జలకళ మోట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

వైఎస్ఆర్ జలకళ కింద మంజూరైన బోరుబావి మోటర్లను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి అర్హులైన రైతులకు పంపిణీ చేశారు. బెలుగుప్ప మండలంలోని బెలుగుప్ప, ఎర్రగుడి, శీర్పి, అంకంపల్లి, ఆవులెన్న, గంగవరం, రామసాగరం, తదితర గ్రామాల్లోని 10 మంది రైతులకు ఆదివారం మోటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తమ భూముల్లో బోరుబావులను ఏర్పాటు చేసుకుని పంటలు సాగు చేసుకోవాలన్న రైతుల కలను వైఎస్ఆర్ జలకళతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారన్నారు. బోరుబావి తవ్వకం మొదలు, విద్యుత్ కనెక్షన్, మోటర్ పంపులను ఉచితంగా అందివ్వడంతో పాటు సబ్సిడీతో డ్రిప్ సౌకర్య ం కల్పిస్తూ సిఎం జగన్ రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జలకళ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సంఘీభావ దీక్షకు మండల జనసేనా నాయకుల మద్దతు



తెదేపా నాయకులతో జనసేనాయకులు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త,

ఇటీవల తెదేపా అధ్యక్షుడు మాజిముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టునుకు సంఘీభావంగా కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు చేపట్టిన సంఘిభావ దీక్షకు మద్దతుగా మండల జనసేనా అధ్యక్షుడు అంజనేయులు, మండల ప్రదానకార్యదర్శులు రాయుడు, నాయకులు గోవిందు, క్యాతన్న, తిప్పేరుద్ర తదితరులు మద్దతుతెలిపారు.

# పాదయాత్రను విజయవంతం చేయండి

అగళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలోని ముత్తేపల్లి గేటు నుండి ఎంఎం పాలెం దత్తాత్రేయ దేవస్థానం వరకు సోమవారం ఉదయం పాదయాత్రను నిర్వహిస్తున్నామని కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మాజీ డీలర్ రాజన్న, వెంకటేష్, కెంచయాదవ్, తిప్పేస్వామి, తదితరులు తెలిపారు. ఈ పాదయాత్రకు మండలంలోని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

# చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం అక్రమం

- సీనియర్ టిడిపి నాయకుడు



మాట్లాడుతున్న దృశ్యం

అమరాపురం,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:

రాష్ట్రంలో జగన్‌రెడ్డి అవినీతి పాలనలలో, ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేయడన దారుణమని మండల సీనియర్ తెలుగుదేశం నాయకుడు నాగోనిపల్లి మంజునాథ్ ఆరోపించారు. రాష్ట్రంలో ఆధాకార వ్యవస్థ కూడా ప్రతి పక్షానికి ఒక వంతు, ఆధికార పక్షానికి మరో వంతుగా వ్యవహరిస్తూ ప్రజా స్వామ్యాన్ని కాలరాస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండనే, అదేవిధంగా ఒక నోటీసు కూడా ఇవ్వకుండా మాజి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం దారుణం అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రామాణికతో కూడిన పరిపాలనను అందిచారని అలాంటి వ్యక్తి నేడు జైల్లో ఉండడం దేశమే కాదు, ప్రపంచంలో ఉన్న అనేకమంది ఐటి ఉద్యోగులు, ముఖ్యమైన నాయకులు కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేసే పరిస్థితిని ప్రజలు గమణిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రిలే నిరీహార దీక్షలు, పోస్టు కార్డు ఉద్యామాలను ముమ్మరం చేస్తున్నారని, అందులో భాగంగా మడకశిర నియోజకవర్గంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సారధ్యంలో చంద్రబాబు నాయుడును విడుదల చేసేదాక ఉద్యామాలు అగవని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా 2024లో చంద్రబాబు రాష్ట్రంలో ఆధికారం చేపట్టడం ఖాయమన్నారు. అరాచక పాలన ఎక్కువ రోజులు కొనసాగే పరిస్థితిలో లేదన్నారు.

# వైయస్సార్ బీమా అందజేసిన ఎంపిపి

అమరాపురం,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:

మండల పరిధిలో హేమావతి గ్రామపంచాయతీ పరిధిలోని కెంకర గ్రామానికి చెందిన రంగనాథ్ విద్యుత్ షాకు గురై మృతి చెందడంతో ప్రభుత్వం అందిస్తున్న వైయాస్సార్ భీమాను మృతుడి భార్య లతమ్మకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను ఎంపిపి ఈరన్న, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అన్ని విధాల చేదోడు వాదోడుగా ఉండాలని లక్ష్యంతో అలాంటి కార్యక్రమాల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంనందు సీనియర్ నాయకుడు మంజునాథ్‌రెడ్డి, నాగరాజు, నరసింహమూర్తి, గ్రామ వాలంటరీ అనిత తదితరులు పాల్గొన్నారు.



భీమాను అందజేస్తున్న దృశ్యం

# నాటి భారత రాజ్యాంగం ముద్దు... నేటి "నియంత" రాజ్యాంగం వద్దు...

- ధీక్షల్లో గుంతకల్లు బార్ అస్సోసియేషన్ టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులు- 12వ రోజుకు చేరిన టిడిపి రిలే నిరాహారధీక్షలు



మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పర్యవేక్షణలో రిలే నిరాహారధీక్షల్లో పాల్గొన్న గుంతకల్లు బార్ అస్సోసియేషన్ టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులు.

గుంతకల్లు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

భారత రాజ్యాంగం అపహాస్యం తీరుగా ఆంధ్రరాష్ట్రంలో ప్రస్తుత వైకాపా ప్రభుత్వం ఓ నియంత రాజ్యాంగం పాలన సాగుతుండటంకు తార్కాణంగా గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో 14యేళ్ల ముఖ్యమంత్రిగా దాదాపు 45యేళ్ల సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి 73యేళ్ల వయసు కలిగిన నారా చంద్రబాబునాయుడు పట్ల చోటుచేసుకున్న అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని గుంతకల్లు బార్ అస్సోసియేషన్ టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులు ఉద్ఘాటించారు. టిడిపి రాష్ట్ర కమిటీ ఉత్తర్వుల మేరకు మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పర్యవేక్షణలో గత 11రోజులుగా కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహారధీక్షలు ఆదివారం 12వ రోజుకు చేరుకున్నాయి. సదరు ధీక్షలలో భాగంగా గుంతకల్లు బార్ అస్సోసియేషన్ టిడిపి లీగల్ సెల్ సభ్యులైన సీనియర్, జూనియర్ న్యాయవాదులు బి.లక్ష్మన్న, మద్దికెర వెంకటేశులు, ఎన్.ఎల్.ప్రసాద్, ఎన్.హేమాద్రి, కె.రాజశేఖర్, పత్తికొండ నాగరాజు, నెలగొండ రమేష్, పెంచలపాడు చంద్రశేఖర్ తదితరులు " ఓ నియంతపై పోరాటం " " అన్నా చంద్రన్నా... మీ వెంటే మేము సైతం " అంటూ నినదిస్తూ తమవంతు మద్దతుగా రిలే నిరాహారధీక్షలలో భాగస్వామ్యం అందించారు. వారి ధీక్షలకు మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ బండారుఆనంద్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఆర్.శ్రీనాథ్‌గౌడ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసగిరి మణికంఠ, టిడిపి జిల్లా పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తిహిమబిందు తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్ల ప్రస్తుత వైకాపా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సాక్ష్యాలు చూపకుండా అవినీతి జరిగిందంటూ ఆరోపణలతో కేవలం కక్ష్య సాధింపు తీరులో అక్రమ ంగా అరెస్ట్ చేసి రిమాండుకు తరలించడం గర్హనీయమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి ముఖ్యమంత్రిను చూడలేదని, కేవలం రాక్షసక్రీడగా రాజకీయంతో పోలీసులను తన చెప్పుచేతలతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి భారత రాజ్యాంగం అమలు కాకుండా కేవలం తన తాత పులివెందుల రాజారెడ్డి రాజ్యాంగం అమలు తీరులో రాష్ట్ర పాలన సాగిస్తుండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం రాజారెడ్డి రాజ్యాంగంగా అమలుగా ఉన్న వైకాపా ప్రభుత్వ ముఖ్యమంత్రి జ"గన్" రెడ్డి సారథ్యంలోని ఓ నియంతపై న్యాయపోరాటంలో చంద్రబాబుకు మద్దతుగా మేము సైతం అంటూ మద్దతుగా వచ్చామన్నారు. ప్రస్తుత 12రోజు కొనసాగిన రిలేనిరాహార నిరసనధీక్ష ముగింపులో భాగంగా వారు మద్దతునిస్తూ సాయంత్రం ధీక్షాపరులకు కొబ్బరిబోండాలను అందించి ధీక్షలను విరమింపచేశారు.

భంగకరం కాకూడదని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సుతిమెత్తగా హెచ్చరికలతో " బాబాయి " - " అబ్బాయి" ల మధ్య సయోధ్యకు తెర లేపారు. దీంతో తన రాజకీయ చాతుర్యంలో చేసేదేమి లేకపోవడంతో తన భార్య చైర్మెన్ పదవికి రాజీనామా చేసేందుకు కుటుంబంతో చర్చించేందుకు ఓ ఐదు రోజుల పాటు గడువు కోరడంతో ఇరువర్గాలుతో పాటు పెద్దలు సమ్మతించినట్లు విశ్వసనీయ సమాచారం. ఏదిఏమైనా " బాబాయి " సహకారం (?) గా నాటి హామీ మేరకు పార్టీ పెద్దల అండదండల అంగీకారంతో " అబ్బాయి " (చినబాబు) కోరికగా తన తండ్రి దివంగతనేత ఎన్.గాదిలింగప్ప ఆశీస్సులతో గుంతకల్లు పురపాలక సంఘం నూతన చైర్మెన్‌గా " ఎన్.వెంకటలక్ష్మి " ప్రమాణ స్వీకారోత్సవంతో పదవి భాధ్యతలను చేపడుతున్నట్లు పట్టణంలో " అబ్బాయి " అభిమానులు, పలువురు పార్టీ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం సాగిస్తున్న తీరుండటం కొసమెరుపు.

# కనగానపల్లిలో కరపత్రాల కలకలం

-ఎం.సురేష్ కుటుంబంపై అసభ్య పదజాలంతో ముద్రణ

కనగానపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



కలకలం రేపుతున్న కరపత్రం ఇదే

మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 6 గంటలలోపే ముద్రించిన కరపత్రాలను ప్రధాన రహదారుల్లోని వీధుల్లో విసురు కుంటూ కొందరు వ్యక్తులు వెళ్లారని తీరా కరపత్రాలు గ్రామంలోని ప్రజలు చదివితే మండల కేంద్రానికి చెందిన ఎం.సురేష్ అనే వ్యక్తితో పాటు కుటుంబసభ్యులపై వారి వ్యక్తిగత విషయాలను వారు అసభ్య పనులు చేశారనే అక్షరాలు ము ద్రించి వున్నాయని ఈ కరపత్రాలు చదివిని ప్రతి ఒక్కరూ ఇది ఎవరు చేశారనే దానిపై గ్రామంలో గుంపులుగా చేరి చర్చించుకుంటున్నారు. కరపత్రాలు రాయించి ఎవరుపంచారని మండలకేంద్రంలోని ప్రజలు ఈవిషయంపై తండోపతండాలుగా చర్చించుకుంటున్నారు. ఎస్ఐ హనుమంతరెడ్డిని వివరణ కోరగా తాను హిందూపురంలో వినాయక నిమజ్జనం డ్యూటీలోవున్నానని తెలిపారు.

# భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త:

కురువ సంఘం ఆధ్వర్యంలో గోరంట్ల హిందూపురం ప్రధాన రహదారి ప్రక్కన (తసిల్ధార్ కార్యాలం వెళ్ళే దారి) మండల కురువ సంఘం గౌరవాధ్యక్షులు వెంకటేష్, అధ్యక్షులు దంత వైద్యులు గిరి ప్రసాద్, ఉపాధ్యక్షులు సద్యనారాయణ నేతృత్వంలో మండల కురువల సోదరులు సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగేనాయక్, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, అగ్రి అడ్వైజర్ కమిటి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి తదితర వైసిపి నాయకులతో కలిసి కనకదాసు విగ్రహ భూమి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహ భూమి పూజా కార్యక్రమానికి విచ్చేసిన మండల కురువ కుల సోదరులకు మరియు వైసిపి ప్రజా ప్రతినిదులకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాధాలు తెలుపుతున్నామని వారు తెలిపారు.

